రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ప్రజా తీర్పును శిరసా వహిస్తా

-బీఆర్ఎస్ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,డిసెంబర్ 3(ప్రభాతవార్త) అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా నా జీవితం ప్రజా సేవకే అంకితమంటూ ప్రజా తీర్పును శిరసా వహిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం పరిగి పట్టణంలోని వ వ్యవసా య మార్కెట్ యార్డు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన ఆయన ఎన్నికల ఫలితా లు ప్రతికూలంగా రావడంతో అక్కడే విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని,గెలిచినంత మాత్రాన ఉప్పొంగేది లేదని,ఓటమి చెందినా కుంగిపోయేది లేదన్న నరేందర్‌రెడ్డి పదవులు అలంకారం కాదని,ప్రజలు ఇచ్చిన తీర్పుతో ప్రజల మధ్యనే ఉంటూ మరింత బాధ్యతగా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రజలు కాంగ్రేస్‌కు అనుకూలంగా తీర్పు నివ్వడం జరిగిందన్నారు.ఎవ్వరు అధైర్య పడవద్దని తన గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు.అధికారం ఉన్నా లేకున్నా ఎప్పటి లాగానే నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : ఏ రంగమైన గెలుపు ఓటములు సహజమేనని, నా కోసం కష్టప డ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కౌంటింగ్ అనం తరం ఆయన సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలకు, అభిమానులకు సం దేశం పంపించారు. అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పటిలాగానే నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటా నని, ప్రతి క్షణం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. ఎవరు అధైర్య పడొద్దని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజల మధ్యే ఉంటానన్నారు. గత 9 సంవత్సరాలుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నా వెన్నంటే ఉన్నారని, వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సందేశంలో పేర్కొన్నారు.

విజయం సాధించిన తరువాత సతీమణితో కలిసి విక్టరీ సింబల్ చూపుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్‌కే జైకొట్టిన కల్వకుర్తి

బీజేపీ అభ్యర్థి ఆచారిపై కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి విజయం

ఆమనగల్లు, డిసెంబర్ 03, ప్రభాతవార్త: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాం గ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమీప బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిపై 5410 ఓట్ల మెజార్టీతో విజయం సాధిం చారు. కాంగ్రెస్-బీజేపీలు ప్రతి రౌండ్‌లో హోరాహోరీగా తలప డినట్లు కనిపిం చింది. నగర సమీ పంలోని మంగళపల్లి సీవి ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆది వారం కల్వకుర్తి నియో జకవర్గ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను చేపట్టారు. మొత్తం 262 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు నిర్వహించగా, 241762 ఓట ర్లకు గాను 201285 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. కాగా నమోదైన ఓట్లను 19 రౌండ్‌లలో అధికారు లు లెక్కించారు. మొత్తంగా (పోస్టల్ బ్యాలెట్ కలుపుకుని) కాంగ్రేస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసి రెడ్డి నారాయణరెడ్డికి అత్యధి కంగా 75858 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచా రికి 70448, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్కా జైపా ల్‌యా దవ్‌కు 42847 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 12132 ఓట్లు పడ్డాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి 5410 ఓట్ల మోజార్టీతో బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిపై విజ యం సాధించారు.

పోస్టల్ బ్యాలెట్ వివరాలు

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో 1526 ఓట్లు నమోదయ్యాయి. కాంగ్రెస్ పార్టీ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ను అత్యధికంగా కైవసం చేసుకోగా రెండవ స్థానంలో బిజెపి, మూడో స్థానంలో బీఆర్ఎస్, నాల్గవ స్థానంలో బీఎస్పి ఉన్నా యి. బీజేపీ 479, కాంగ్రేస్‌కు 800, బీఆర్ఎస్‌కు 209, బీఎ స్పి 21, ఇతరులకు 17 నమోదయ్యాయి.

మరో చరిత్ర సృష్టించిన కాంగ్రెస్

'ఫైలట్' అవినీతి సామ్రాజ్యానికి అంతం
తాండూరులో "కారు" పంక్చర్
కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి విజయం

ఓట్ల లెక్కింపు కేంద్రం నుండి బయటకు వెళ్తున్న రోహిత్‌రెడ్డి

తాండూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ మరో ఛరిత్ర సృష్టించింది. కాం గ్రెస్ ప్రభంజనానికి తాండూరులో కారు పంక్చర్ అయ్యింది. స్థానిక బీఆర్ఎస్ ఎమెల్యే రోహిత్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యానికి ప్రజలు అంతం చెప్పారు. తాండూరు నియోజకవర్గంలో కాం గ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి చరిత్ర సృష్టించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఫైలట్ రోహిత్‌రెడ్డి ఆరు నెలలు తిరగకముందే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. తాండూ రు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకున్న రోహి త్‌రెడ్డి గత నాలుగున్నరేళ్లుగా తాండూరులో తన అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని విమర్శలు మూటగట్టు కున్నారు. తాండూరు కార్మాగారాలలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి యువతను పెడదారిలోకి తీసుకువెళ్లారని, యువతను, డ్రగ్స్, మద్యానికి బానిసలను చేశారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కూడ రోహిత్‌రెడ్డి పేరు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా మరోసారి తాండూరులో ఎమ్మెల్యేగా గెలవాలని పట్టుతో ఉన్న రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమాలో ఉన్న రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ సునామిలో కొట్టుకుపోయారని, తాండూరులో ఫైలట్ అవినీతి సామ్రాజ్యానికి ప్రజలే గుణపాఠం చెప్పారని పలువురు చర్చిం చుకుంటున్నారు. ఆదివారం తాండూరుకు సబంధించి పరిగిలో జరిగిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో తాము గెలుస్తామని బీఆర్ ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి ఎంతో ఉత్సాహంలో ఉదయం నుంచి తన అనుచరులతో కలిసి అక్కడే కూర్చున్నారు. అయితే, మధ్యహ్నం ఓట్ల లెక్కింపు 16వ రౌండ్‌కు చేరుకోగానే కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ అమాంతం పెరిగిపోయంది. దీంతో ఎలాగైనా ఓడిపోతున్నామని తెలుసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి ఎన్నికల లెక్కింపు పూర్తికాకుండానే తన అనుచరులతో కలిసి బయటకు వెళ్లిపోయాయరు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి 5,921ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డిపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

కడ్తాల్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు

కడ్తాల్,డిసెంబరు 03 ప్రభాతవార్త : కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజ యం సాధించిన సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ కీలక నేతలు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి కార్య కర్తలకు స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో మల్లారెడ్డి ఘన విజయం

కాంగ్రెస్ అభ్యర్థిపై 33,419 ఓట్ల మెజార్టీతో గెలుపు
దేవుడు కరుణిస్తే మరోసారి మంత్రినైతా..
సంచలన వాఖ్యలు చేసిన మల్లారెడ్డి

మేడ్చల్, డిసెంబర్ 3. ప్రభాతవార్త ఃి మేడ్చల్‌లో చామ కూర మల్లారెడ్డి రెడ్డి మరోసారి ఎమ్మె ల్యేగా విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొసాగినప్పటి కిని మేడ్చల్‌లో మాత్రం మాజీ మంత్రి మల్లారెడ్డి మరో సారి భారీ మెజార్టీతో గెలుపొందా రు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)పైన ఓట్ల లెక్కిం పులో మొదటి నుండి మెజార్టీ సాధించి చివరకు 33,419 ఓట్లతో విజయం సాధించారు. మంత్రి మల్లారెడ్డి గెలుపుతో మేడ్చల్ నియో జకవర్గంలో పండుగ వాతావరణం నెలకొని కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఇప్పటి వరకు మంత్రిగా కొసాగిన మ ల్లారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ హవ వీచడంతో కేవలం ఎమ్మె ల్యేగానె ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. భారీ

మెజా ర్టీతో మల్లారెడ్డి గెలుపొందినా రాష్ట్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుండటంతో మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థికి మంత్రి పదవి పో యిం దనే ఆలోచనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు లోలోన మదన పడుతున్నారు. కాగా మల్లారెడ్డి మాత్రం గెలిచిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ దేవుడి ఆశీర్వాదం ఉంటే మరోసారి మంత్రిని అవుతా నని చెప్పడం గమ నార్హం. బీఆర్ఎస్‌లో ఉన్న మల్లారెడ్డి దేవుడి ఆశీర్వాదంతో మంత్రి అవుతానని చెప్పడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డి

విజయోత్సవ ర్యాలీలో మల్లారెడ్డి

మంత్రి అవుతాననే నేపద్యంలో కాంగ్రెస్‌లో చేరుతారా అనే గుసగుసలు వినపడుతున్నా యి. విజయం సాధిం చిన అనంతరం కీసరలో కౌంటింగ్ కేంద్రం వద్ద మ ల్లారెడ్డి విజయోత్సవ ర్యాలీ నిర్వయించారు. ఈ సంద ర్భంగా ఆయన పూజలు నిర్వయించడానికి కీసరగుట్టకు వెళ్లారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి.

న్యాయనికి అన్యాయానికి జరిగిన సమరం

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలో న్యా యానికి అన్యాయానికి జరిగిన సమరంలో ప్రజలు సరియైన తీర్పు ఇచ్చారని, ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ విజయబహుట ఎగరవే యడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ... రాష్ట్రంలో, నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా నియంత పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని వారి కష్టాలు నేటితో తీరిపోతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధిం చడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గంలో వీర్లపల్లి శంకర్ విజయం 7128 ఓట్ల అధిక్యంతో విజయం సాధించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నతికై రాష్ట్ర పీసీసీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, ఆయన కృషి వల్లే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు త్వరలోనే అందజేస్తామని ఆయన అన్నారు. అనంతరం పార్టీ అభిమానులతో కలిసి బీఆర్ఎస్ పాలన నుంచి స్వేచ్ఛ లభించిందని పావురాన్ని గాలిలోకి వదిలేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్, సీనియర్ నాయకుడు కాశీనాథ్‌రెడ్డి, దంగు శ్రీను, షాద్‌నగర్ పట్టణ అధక్షుడు కొంకళ్ల చెన్నయ్య తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి జిల్లాలో మంత్రి పదవీ మల్‌రెడ్డికా మరోకరికా..?

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : రంగారెడ్డిజి ల్లాలో ఇబ్రహీంపట్నం నుంచి గెలుపొందిన మల్‌రెడ్డి రంగారెడ్డికి ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవీ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసినటువంటి మల్‌రెడ్డి రంగారెడ్డికి ఈ సారి రంగారెడ్డి జిల్లా నుంచి కాంగ్రెస్‌పార్టీ మంత్రి వర్గంలో అవకాశాలు కల్పించనున్నట్లు రాజకీయ నిపుణులు, కొంత మంది మేధావులు అభిప్రా యపడుతున్నారు. గతంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కొద్ది మెజార్టీతో ఓటమీ పాలైన మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ సారి అనూహ్యంగా సర్వేలకు అంతుబట్టని రీతిలో భారీ మెజార్టీతో గెలుపొందడంతో నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా నగర శివారు ప్రాంతాలతో పాటు కాంగ్రెస్ శ్రేణుల్లో భారీ ఎత్తున టపాసులు పెల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. సీనియర్ నాయకుడిగా అన్ని వర్గాలకు అందు బాటులో ఉండే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవీ వస్తుందనే ఆశభావాన్ని జిల్లాలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మంత్రి పదవీ మల్‌రెడ్డి రంగారెడ్డికా మరోకరికా అని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు.



గెలుపు పత్రాన్ని స్వీకరిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలిచిన వీర్లపల్లి శంకర్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఈ విజయం నాది కాదు మా అన్నలది

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ డిసెంబర్3,ప్రభాతవార్త: షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజల, దీవెనలతో...మా అన్నలు షాద్‌నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్,కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,ఫరుఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్‌రాం రెడ్డి, కేశంపేట పల్లె బ్రదర్స్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లనమోని యాదయ్య యాదవ్,మాజీ మేకగూడ సింగిల్ విండో చైర్మన్ మామిడి జనార్దన్ రెడ్డి,ప్రముఖ పారిశ్రామిక ,వాణిజ్యవెత్త జాందగుడెం గోవర్ధన్ గౌడ్‌లతో పాటు నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.నా గెలుపుకు మీదీవనలే శ్రీరామ రక్ష అని ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శంకర్ గెలుపుతో షాద్‌నగర్ రూపురేఖలు మారుతాయి

షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వీర్లపల్లి శంకర్ పాలనలో షాద్‌న గర్ రూపురేఖలు మారబోతున్నాయని నందిగామ మండల కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జీ జిల్లెల బాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వీర్లపల్లి శంకర్ గెలవడం షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు సువర్ణ అక్షరాలతో లిఖించదగినదన్నారు.కృషి పట్టుదల సాధించాలనే తపన ఉంటే వీర్లపల్లి శంకర్‌ను చూసి నేర్చుకోవాల్సింది ఎంతై ఉందన్నారు.వీర్లపల్లి శంకర్ గెలుపు భవిష్యత్ తరాలకు ఆదర్శమన్నారు.

చేవెళ్లలో కాలే యాదయ్య హ్యాట్రీక్

-నువ్వా..నేనా..రౌండ్ రౌండ్‌కు గుండెల్లో గుబులు..
-గట్టి పోటిని ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్
-స్వల్ప మెజార్టీ 268 ఓట్లు అధిక్యతో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం
అభ్యర్థి కాలే యాదయ్య గెలుపు

కాలే యాదయ్యకు ఏమ్మెల్యేగా ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి సాయిరాం

చేవెళ్ళ, డిసెంబర్ 3, ప్రభాతవార్త : చేవెళ్ల అసేంబ్లీకి జరిగిన హోరా హోరీ ఎన్నికల్లో కాలే యాదయ్య ముచ్చ టగా మూడవ సారి గులిచి హ్యాట్రిక్ సాధించారు. ను వ్వా..నేనా.. అన్నట్లు రౌండ్ రౌండ్‌కు పెరుగుతూ తగ్గు తూ ఓట్లు రావడంతో అభ్యర్థుల గుండెల్లో గుబులు మొ దలైంది. మొదటి సారి కాంగ్రేస్ అభ్యర్థిగా పోటి చేసిన పామెన భీంభరత్ గట్టి పోటినిచ్చారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యపై నియోజకవర్గంలో చాలా వ్యతిరేకత కపిపించినప్పటికి స్వల్ప మెజార్టీ 268 ఓట్ల అధిత్యకతో గెలిచారు. 250 ఓట్లు తగ్గుతూ.. 500 ఓట్లు పెరుగ తుండటంతో అభ్యర్థులతో పాటు అనుచ రులకు కూడ నరాలు తెగినంత పనైంది. నరాలు తెగె ఉత్కంఠ మధ్య రెండు ఓట్లతో ఐనా గెలిస్తే చాలంటూ ఇద్దరు అభ్యర్థులు భగవంతున్ని వెడుకున్నారు.

మొదటి రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యకు 3368 ఓట్లు కాంగ్రేస్ అభ్యర్థి పామెన భీంభరత్‌కు 2858,బిజెపి అభ్యర్థికి కెఎస్ రత్నంకు1801,రెండవ రౌండ్‌లో కాలే యాద య్యకు 3189,పామెన భీంభం త్‌కు 2829, కెఎస్‌రత్నంకు 1590, మూడవ రౌండ్ లో కాలే యాదయ్యకు 3873,పామెన భీంభరత్‌కు 2664, కెఎస్ రత్నంకు 1498, నాలుగవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3565,పామెన భీంభరత్‌కు 2884,కెఎస్ రత్నంకు 2732,ఐదవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3320, పామెన భీంభరత్‌కు 3347,కెఎస్ రత్నంకు 1996, ఆరవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 4040,భీంభరత్‌కు 3530, కెఎస్ రత్నంకు1860, ఏడవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 4374,పామెన భీంభరత్‌కు 3202, కెఎస్ రత్నంకు 2349, ఎనిమిదవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 4548,పామెన భీంభరత్ 2635,కెఎస్ రత్నంకు 2384, తోమ్మిదవ రౌండ్‌లో కాలే యాయ్యకు 333 2,పామెన భీంభరత్‌కు 2694కెఎస్ రత్నంకు2357. పదవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3344, పామెన భీంభరత్‌కు 4200, కెఎస్ రత్నంకు 2546, పదకోం దవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3651,పామెన భీంభరత్‌కు 4640,కెఎస్ రత్నంకు 2171,పన్నెండవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3060, పామెన భీంభర త్‌కు 3206,కెఎస్ రత్నంకు 2336, పద మూడవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 2965, భీంభరత్‌కు 3231, కెఎస్ రత్నంకు 1640, పద్నా లుగవ రౌండ్ లో కాలే యాయ్యకు 3313, పామెన బీంభరత్‌కు 3959,కెఎస్ రత్నంకు 940, పదిహెనవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3639, పామెన భీంభరత్‌కు 3960, కెఎస్ రత్నంకు 955, పద హరవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3241,పామెన భీంభరత్‌కు 3611, కెఎస్ రత్నంకు 1098,పదిహెడవ రౌండ్‌లో 3905, పామెన భీంభరత్‌కు 4229, కెఎస్ రత్నంకు 1387, పద్దెనిమిదవ రౌండ్‌లో కాలే యాద య్యకు 2752, పామెన భీంభరత్‌కు 4286, కెఎస్ రత్నంకు 1642, పంతోమ్మిదవ రౌండ్‌లో కాలే యాద య్యకు 3077, పామెన భీంభరత్‌కు 4045, కెఎస్ రత్నం 1258, ఇరవైవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 4426,పామెన భీంభరత్‌కు 3706,కెఎస్ రత్నంకు 1589,ఇరవై ఒకటవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 3690,పామెన భీంభరత్‌కు 3836, కెఎస్ రత్నంకు 1445,ఇరవై రెండవ రౌండ్‌లో కాలే యాదయ్యకు 1171,పామెన భీంభరత్‌కు 1429, కెఎస్ రత్నంకు 312 ఓట్లు పోలైనవి. మొదటి రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 510 ఓట్లు లీడ్, రెండవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 360 లీడ్, మూడవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 1209లీడ్, నాలు గవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 681లీడ్, ఐదవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 27లీడ్, ఆరవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 510 లీడ్, ఏడవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 1172లీడ్, ఏనిమి దవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 1913లీడ్, తోమ్మిదవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 638లీడ్, పదవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 867లీడ్, పదకోండవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 989లీడ్, పన్నెండవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 146లీడ్, పద మూడవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 266లీడ్, పద్నాలు గవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 646లీడ్, పదిహెనవ రౌండ్ లో కాంగ్రేస్‌కు 321లీడ్, పదహరవ రౌండ్‌లో కాంగ్రేస్ కు 370లీడ్, పదిహేడవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 324లీ డ్, పద్దెనిమిదవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 1534లీడ్, పంతోమ్మిదవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 968లీడ్, ఇరవైవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 720లీడ్, ఇరవై ఒకటవ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 146లీడ్, ఇరవై రెండవ రౌండ్‌లో కాంగ్రేస్‌కు 258 లీడ్ సాధించింది.

తాండూరులో ప్రజల 'విజయం'

తాండూరు ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చి బిద్దే
బాధ్యత నాదే : కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి

విజయకేతనం చూపిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి

తాండూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూ రులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం తాండూరు ప్రాంత ప్రజల విజయమేనని ఆ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నా రు. ఆదివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఫైలట్ రోహిత్‌రెడ్డిపై 6583ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి మనోహా ర్‌రెడ్డి గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డికి 83,684ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి 77,763ఓట్లు వచ్చాయి. అదేవి దంగా కాంగ్రెస్ పార్టీకి బ్యాలెట్ ఓట్లు 662 రావడంతో 6583 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ సం దర్భంగా ఎన్నికల లెక్కింపు అనంతరం మనోహార్‌రెడ్డి మీడియాతో మా ట్లాడుతూ.. తాండూరు ప్రాంత ప్రజలు ఎంతో అభిమానంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, కాంగ్రెస్ గెలుపు వెనుక పార్టీ నాయకులు, కార్యకర్త కృషి ఎంతో ఉందని అన్నారు. తనపై ప్రజలు ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా తాండూరు ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని బరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు విద్యా, వైద్యం, వ్యాపార రంగాలలో పురోగతి సాధించేలా కృషి చేస్తానని తెలిపారు. విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

వికారాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ విజయం

అభ్యర్థి గెలుపు పత్రాన్ని అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి

వికారాబాద్,డిసెంబర్ 03, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ఘన విజయం సాదించారు. ఎన్ని కల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం ఎంతో వ్యూహ రచన చేసినప్పటికీ కాంగ్రెస్ హవా ముందు ఆయన వ్యూహం ఫలించలేదు. బీఆర్ ఎస్ నేతల అంచనాలకు మించి కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాదించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లు విరిసింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న పూర్తి కావడంతో ఆదివారం పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జిల్లా లోని నాలుగు నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ అభ్య ర్థులు విజయం సాదించారు. వికారాబాద్ నియోజవర్గానికి వస్తే..మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కు మార్, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆ

ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా..

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్

కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల తీర్పుకు తాను స్వాగతిస్తున్నామన్నారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి ప్రజల మధ్య ఎల్లప్పుడు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలుకు చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామన్నారు.

ప్రజా తీర్పును అంఫీకరిస్తున్నా..

కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి శ్రీగణేష్

కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో తన గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు, నాయకులు సహాయ సహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఎన్నికల్లో ఓటర్ల తీర్పును తాను అంఫీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

కెసిఆర్ అహం, పోగరుతోనే ఓటమి

జి.కరుణాకర్‌రెడ్డి ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త:బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ బలుపు, అహం, పోగరు వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు పదవి చేపట్టిన కెసిఆర్ ప్రజలను, నాయకులను పూర్తిగా విస్మరించి నియంతలా వ్యవహరించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఏలాంటి హామీలు ఇవ్వకపోయినా అధికారంలోకి వచ్చే పరిస్థితి కల్పించారని ఆయన తెలిపారు. కెసిఆర్ బాటలోనే ప్రజలకు, నాయకులకు అందుబాటులో లేకుండా సామాజిక న్యాయం మీద ఆధారపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరిని మార్చుకుని వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక శాతం రెడ్డు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. రెడ్ల నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించారనే దానికి ఇదే నిదర్శనమన్నారు.

వీరవల్లి శంకర్ ఘన విజయం పట్ల హర్షం

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరవల్లి శంకర్ ఘన విజయం సాధించడం పట్ల తెలంగాణ రజకాభివృద్ధి సంస్థ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సీమల శంకర్, జంటనగరాల రజక సంఘం నాయకులు నర్సింహ్మా, హరినాథ్, నర్సింగ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక కులాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఎంబిసి కులాలకు చెందిన వీరవల్లి శంకర్‌కు షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చి గెలిపించినందుకు ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎస్‌పిఐ

గన్‌పార్కులో విజయోత్సవాలు నిర్వహిస్తున్న ఎస్‌పిఐ కార్యకర్తలు

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభావార్త: తెలంగాణ రాష్ట్ర శాసన సభ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, విజయం సాధించిన అభ్యర్థులకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం గన్‌పార్కులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎస్‌పిఐ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ప్రకటించిదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,డిసెంబరు 3 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆదివారం ఘాన్సీబజార్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం గాంధీభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు నాయకులు పాల్గొన్నారు.కాగా చార్మినార్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి టపాకాయలు పేల్చారు.

గోషామహల్‌లో తారుమారైన బిఆర్ఎస్ అంచనాలు

గోషామహల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్‌వ్యాస్ నాయకులు, కార్యకర్తల అంచనాలు తారుమారు అయ్యాయి. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో52 శాతంపోలింగ్ జరుగగా,2018 జరిగిన ఎన్నికల పోలింగ్ మాత్రం దాదాపు 60 శాతం పోలింగ్ జరిగింది.2023 నవంబర్ 30 జరిగిన ఎన్నికల్లో అధిక శాతం గెలుపుపైధీమా వ్యక్తంచేసిన నందకిషోర్‌వ్యాస్‌కు నిరాశ ఎదురైంది. బిజెపి అభ్యర్థిగా 2014, 2018,2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా రాజాసింగ్ లోధా హ్యాట్రిక్ విజయం సాధించారు.ఓటింగ్‌పై లెక్కలు,కూడికలు,తీసేవేతలతో బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గంలోని నంద్‌కిషోర్‌వ్యాస్ ఓటమికి షాక్ గురయ్యారు.గెలుపు నల్లేరుపై నడక అనే విధంగా విజయం సాధిస్తానని అనుకున్నారు.కాని అందుకు విరుద్ధంగా ఫలితం రావడంతో మల్లగుల్లాలు పడుతున్నాడు. బిఆర్ఎస్‌కు దత్తాత్రేయనగర్,జాంబాగ్ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ అభ్యర్థికి అధిక్యత రాగా,మిగతా మంగళ్‌హాట్,గోషామహల్, బేగంబజార్, గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిజెపికి 17 రౌండ్లల్లో 14 రౌండ్‌లల్లో అధిక్యత ప్రదర్శించి విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు.కేవలం 6వేలపైచిలుకు ఓట్లు సాధించి డిపాజిట్ కోల్పోయింది.మంగళ్‌హాట్,బేగంబజార్,గోషామహల్,గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిఆర్ఎస్ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు.అందుకు సాధించిన ఓట్లే నిదర్శమని తెలుస్తుంది.ఓటింగ్ సరళిని బట్టితెలుస్తుంది. బేగంబజార్ డివిజన్‌లోని ఇందిరానగర్,మ్యాజిరియాక్యాంపు బస్తీలలో మైనార్టీలు అధికంగా ఉన్నారు.ఇక్కడ కాంగ్రెస్, టిఆర్ఎస్‌కు చెరి సగం ఓట్లు పోలైనట్లు తెలుస్తుంది.గోషామహల్ డివిజన్‌లో రజాక్ పురా, దత్తాత్రేయనగర్,జాంబాగ్, బోగ్గులకుంట, చుడీబజార్, బస్తీలలో కూడా మైనార్టీలు బిఆర్ఎస్‌కు ఓట్లువేసినట్లు తెలిసింది.ఇందిరానగర్, దేవినగర్,అంబేద్కర్‌నగర్, మొగరంబస్తీ,అశోక్‌బజార్,గౌలివాడ బస్తీలలో బిజెపికి అధికంగా ఓట్లుపోలైనట్లు కనిపిస్తుంది.

అత్యధికంగా దళితులు ఉండటం మూలంగా రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు నివ్వడంతో ఏక పక్షంగా బిజెపికి ఓటు వేసినట్లు చెబుతున్నారు.బిజెపికి యువత ఆకర్షితుల య్యా రు. ఫించన్లు, ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పొందిన లబ్ధిదారులు బిఆర్ఎస్‌కు ఓటువేసినట్లు చెబుతున్నారు. బిఆర్ ఎస్‌కు అంతర్గత విభేదాలతోపాటు ఓట్లు గల్లంతుకూడా నష్టం కలిగించాయి. బిజెపికి వ్యాపారులు,మార్వాడి కులస్తులు బిఆర్ ఎస్‌కు ఓటువేసినట్లు ప్రచారం జరుగుతుంది. అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారంత బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తుంది. గోషామహల్ నియోజకవర్గంలో ముచ్చట మూడవసారి బిజెపి అభ్యర్థి రాజాసింగ్ విజయం సాధించారు.

కార్వాన్‌లో మజ్లిస్ విజయకేతనం.. హ్యాట్రిక్ సాధించిన కౌసర్

- మజ్లిస్‌కు 41,986 మెజార్టీ

- రెండవ స్థానానికి పరిమితమైన బిజెపి

నియామక పత్రాన్ని అందుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్‌లో మజ్లిస్ విజయకేతనం ఎగురవేసింది. ఎమ్మెల్యేగా కౌసర్ మోహియుద్దీన్ హ్యాట్రిక్ సాధించడంతో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎంఐఎం, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు పోటీపడగా స్థానాలను మాత్రం పదిలంగానే కొనసాగించి ఓటు బ్యాంకును మాత్రం పెంచుకున్నారు. ఎంఐఎం అభ్యర్థి గెలుపును సాధించినా..గతంలో కంటే తక్కువ మెజార్టీకే పరిమితమైనారు. ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్‌కు 83,388 ఓట్లు రాగా, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌కు 41,402 ఓట్లు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణకు 29,194 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్‌కు 18,160 ఓట్లు వచ్చాయి. ఎంఐఎం అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ 41,986 ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌పై విజయ కేతనం ఎగురవేశారు.

కార్వాన్ ప్రజలకు రుణపడి ఉంటా - ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్.

కార్వాన్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కౌసర్ మోహిుద్దీన్ తెలిపారు. ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే తనను హ్యాట్రిక్ దిశగా నడిపించాయన్నారు. మజ్లిస్ పార్టీ వెంటే కార్వాన్ ప్రజలు ఉన్నారని, వారి అభివృద్ధే ప్రధాన లక్ష్యమన్నారు. కుల,మతాలకు అతీతంగా రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. తనకు మూడవ సారి అవకాశం కల్పించిన మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, ఎన్నికల్లో తన గెలుపుకోసం కృషి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముషీరాబాద్‌లో మరోసారి ముఠా విజయం

ఫలించని మోదీ, రాహుల్ రోడ్‌షోలు

ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి

అంజన్‌కుమార్‌యాదవ్, బిజేపీ అభ్యర్థి పూసరాజు

అభివాదం చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో మరోసారి ముఠా గోపాల్ విజయం సాధించారు. ముందు నుండి ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ అభ్యర్థి పూసరాజులు ఓటమి చవిమూశారు. ఎలాగైనా మాదే విజయం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేసిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులలో చివరకు విజయం బీఆర్ఎస్‌నే వరించింది. ఎలాగైనా ముషీరాబాద్‌లో గెలిచి తీరాలనే పట్టుదలతో జాతీయ పార్టీల అధినాయకులు సైతం ఇక్కడ రోడ్‌షో నిర్వహించి, ప్రజల మన్ననా పొందాలని ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విఫలమ య్యాయి. దేశ ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం ఈ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించిన విషయం తెలిసినదే. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు ప్రజలు మాత్రం ముఠా గోపాల్‌నే గెలిపించారు.

పెరిగిన మెజారిటీ: గత ఎన్నికలతో పోల్చి చూస్తే ఈసారి ముషీరాబాద్ లోని ప్రధాన పార్టీలకు మెజారిటీ పెరిగింది. 2018 ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ 72,997 ఓట్లు సాధించగా ఈసారి 75,207 ఓట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ 36,087 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలవగా, ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ 37,410 ఓట్లు సాధించి రెండవ స్థానాన్ని నిలబెట్టారు. గత ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ కే.లక్ష్మణ్ 30.813 ఓట్లు సాధించి, మూడవస్థానానికి పరిమితమవ్వగా ఈసారి కూడా బీజేపీ అభ్యర్థి పూసరాజు 35,443 ఓట్లు సాధించి, మూడవ స్థానానికే పరిమితం అయ్యారు.

ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ విజయం

వరుసగా రెండోసారి.. మొత్తం ఆరోసారి.. రికార్డు సృష్టించిన దానం

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దానం నాగేందర్ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరెడ్డిపై 22,104 ఓట్ల మెజార్టీతో దానం నాగేందర్ విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో దానం నాగేందర్‌కు 67,165 ఓట్లు రాగా విజయారెడ్డికి 45,061 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి 37,931 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1188 ఓట్లు రావడం విశేషం. ఈ విజయంతో మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా దానం నాగేందర్ విజయం సాధించి రికార్డు సృష్టించారు. 2018లో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన దానం 2023 ఎన్నికల్లో అదే పార్టీ నుంచి మళ్ళీ పోటీ చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి గెలుపొందటం విశేషం. రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ, ఖైరతాబాద్‌లో మాత్రం ఆ గాలిని తట్టుకొని భారీ మెజార్టీతో గెలుపొందారు. సమైక్య రాష్ట్రంలో గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తొలిసారిగా ఏర్పడిన ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి, ఎమ్మెల్యేగా దానం గెలుపొంది రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. అంతకుముందు ఖైరతాబాద్ నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పోరేటర్లు, కార్యకర్తలతో కలిసి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు వనం సంగీత యాదవ్, వెల్దండ వెంకటేష్, ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్‌రావు, వనం శ్రీనివాస్ యాదవ్, నురుశెట్టి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ.. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దానం నాగేందర్ అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు యూసుఫ్‌గూడాలోని స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. డిఎన్ఆర్ఎస్ బిఆర్ఎస్ అంటు నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. యూసుఫ్‌గూడా స్టేడియం నుంచి మొదలైన ఈ ర్యాలీ జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ మీదుగా ఫిల్మ్‌నగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలీలో వందలాది కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలతో హోరెత్తించి నృత్యాలు చేశారు.

ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా : ముఠాగోపాల్

చిక్కడపల్లి డిసెంబరు 3 ప్రభాతవార్త: ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్ వ్యాఖ్యానించారు. ఆదివారం గాంధీనగర్‌లో తనను కలిసిన స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక బిఆర్ఎస్ నేత ముఠానరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఠాగోపాల్ మాట్లాడారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపించాయని, కెసిఆర్, కెటిఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జైయువసేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గాంధీనగర్ డివిజన్‌లో జై యువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్‌కు మద్దతుగా పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు 'ముఠాగోపాల్ నాయకత్వం వర్ధిల్లాలి','బిఆర్ఎస్ జిందాబాద్, కెసిఆర్ జిందాబాద్, కెటిఆర్ జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

బిజెపి వైఖరి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాలి

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాల ప్రజా సంఘాల జెఎసి జాతీయ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మాలల పంతం బిజెపిని రాజకీయంగా అంతం అనే నినాదంతో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాలలు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసిందని జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజెపి నిలబెట్టిన 20 స్థానాల్లో ఎస్సీ అభ్యర్థులు ఓడిపోయారని, వారిలో మాదిగలు కూడా ఉన్నారని, మాదిగల ఓట్లు పార్టీలుగా చీలిపోయాయని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం బిజెపికి కలిసి రాలేదన్నారు. కర్ణాటకలో కూడా బిజెపి వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి ఓడిపోయిందని, ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా మూల్యం చెల్లించుకోక తప్పదని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బొందపెడతామని ఆయన హెచ్చరించారు. వర్గీకరణ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకు నిజమైన డిమాండ్ అని రెండు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావంతోనే కాలం చెల్లిన ఆశాస్త్రీయమైన డిమాండ్ అని దళితులందరూ భావించాలని కోరారు. దళితులంతా కలిసి కట్టుగా రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం అసన్నమైందని జి.చెన్నయ్య పిలుపునిచ్చారు.

కుత్బుల్లాపూర్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన కెపి వివేకానంద

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తీవ్ర ఉత్కంఠ రేకెత్తించిన అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుండి కెపి వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయం సాధించడం ఒక ప్రత్యేక కాగా, తెలంగాణ రాష్ట్రానికే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా కెపి వివేకానంద మరొక రికార్డు సృష్టించారు. 85400 ఓట్ల మెజార్టీతో పాటు మొత్తం బిఆర్ఎస్‌కు 1087327 ఓట్లు సాధించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి పోల్ అయిన ఓట్లు 400308 ఓట్లు నమోదు కాగా, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి 100884 ఓట్లు రాగా భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసిన కూన శ్రీశైలంగౌడ్‌కు 101927 ఓట్లు నమోదయ్యాయి. దీనితో వివేకానంద హ్యాట్రిక్ సాధించడమే కాక, తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 85400 ఓట్ల మెజార్టీతో రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంపై ప్రత్యేక ప్రభావాన్ని చూపించాయని, ఈ ప్రభావమే అత్యధిక మెజార్టీకి కారణమని అన్నారు. పాలక పక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సేవకే ప్రాధాన్యతను ఇస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కెసిఆర్, కెటిఆర్‌లకు ఈ విజయం అంకితం చేస్తున్నానని అన్నారు. అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధులగుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్పోరేటర్లు కొలుకుల జగన్, రావుల శేషగిరిరావు, పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల సురేష్‌రెడ్డి, మహమ్మద్ రఫీలతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయంతో భోలక్‌పూర్‌లో సంబరాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మంత్రిగా, నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను చేసిన సేవలను, అభివృద్ధిని గుర్తించిన ఓటర్లు సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించారని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. సనత్‌నగర్ నియోజకర్గంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయం సాధించడంతో భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవాలను జరుపుకున్నారు. మూడు పర్యాయాలు క్రమం తప్పకుండా గెలుపొందిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హ్యాట్రిక్ సాధించారని సంబరాలు జరపుకున్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ, వారికి సేవకే అంకితమైన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఓటర్లు గుర్తించారని, అత్యధిక మెజారిటీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఇతర నేతలు పాల్గొన్నారు.

అంబర్‌పేట్ ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేష్ విజయం

24, 537 ఓట్ల మెజార్టీతో గెలుపు.. వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక



ఆర్వో అపర్ణ నుంచి సర్టిఫికేట్ అందుకుంటున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ తన సమీప అభ్యర్థి సి.కృష్ణ యాదవ్(బిజెపి)పై 12, 537 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. రెడ్డి కళాశాలలో ఈకౌంటింగ్ జరిగింది. 18 రౌండ్ల ఓట్ల లెక్కింపులో మూడు రౌండ్లను మినహాయిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతిరౌండ్‌లోనూ అధిపత్యం కొనసాగించారు. ఈనియోజకవర్గంలో 3,77,101 ఓట్లు ఉండగా వీరిలో పురుషులు 1,46,206, మహిళలు 1,36,883, ఇతరులు 11మంది ఉన్నారు. గత నెల 30న జరిగిన ఓటింగ్‌లో 1,45,470 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈనియోజకవర్గంలో 1013 పోస్టల్ ఓట్లు ఉన్నాయి. వీటిలో బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్‌కు 370 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డికి 322 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్‌కు 279 ఓట్లు వచ్చాయి. ప్రతిరౌండ్‌లో నోటాకు ఓట్లు పడటం గమనార్హం. 18రౌండ్లలో నోటాకు 1308 ఓట్లు వచ్చాయి. ఈనియోజకవర్గం నుంచి 20 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉండగా మిగతా 13మంది వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. బిజెపి మినహా మిగతా పార్టీల అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

తె

యాచారంలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టి శ్రేణులు

యాచారంలో కాంగ్రెస్ పార్టి విజయోత్సవ సంబరాలు

యాచారం,డిసెంబర్ 3,ప్రభాతవార్త..నలబైఎండ్ల తర్వాత ఇబ్రహింపట్నం గడ్డ పై మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టి నుండి గెలిచి చరిత్ర సృష్టించారని యాచారం మండల మాజి ఎంపిపి కాంగ్రెస్ పార్టి సినియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు పెర్కొన్నారు. అదివారం శాసన సభ ఎన్నికల ఫలితాల అనంతరం యాచారం మండల కేంద్రంలో మాజి ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు,రమావత్ జ్యోతిశ్రీనివాస్‌నాయక్,వైస్ ఎంపిపి కోడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ మాజి చైర్మన్ నాయిని సుధర్శన్‌రెడ్డి, నాయకులు ఉప్పల బాస్కర్,మహమ్మద్ గౌస్,డా మస్కు రమేష్, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మ,పార్టి నాయకులు కార్యకర్తలు టపాసులు కల్చి,మిఠాయిలు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిపారు.మండల పరిదిలోని అన్ని గ్రామాల లో సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

నందివనపర్తి దర్గవద్ద మొక్కుతీర్చుకున్న కాంగ్రెస్ పార్టి నాయకులు

యాచారం,డిసెంబర్3,ప్రభాతవార్త..యాచారం మండల పరిదిలోని నందివనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్తి మల్‌రెడ్డి రంగారెడ్డి శాసన సభ్యులుగా అధిక మేజార్టితో గెలిచినందుకు ముస్లిం సోదరులు సాజిద్ షాహిద్‌లు పార్టి గ్రామశాఖ అధ్యక్షులు నెర్రె శ్రీశైలం అద్వర్యంలో అదివారం దర్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి నూట ఒక కోబ్బరికాయ కొట్టి మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్బంగా శ్రీశైలం మాట్లాడుతూ.. నిస్వర్థంతో పనిచేసిన కాగ్రెస్ పార్టి నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు ప్రత్యేకం గా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజా సంగ్రాంలో ప్రజల తీర్పు ఎంతటి వారినైన మట్టి కర్పిస్తుందన్నారు.ముఖ్యంగా యువత విధ్యావంతులు మార్పు కోరుకున్నారని పెర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర అభివృద్ది కాంగ్రెస్ పార్టితోనే సాధ్యమని అభివృద్ది జరుగుతుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టి నాయకులు కార్యకర్తలు పార్టి శ్రేణులు పాల్గోన్నారు.

సిద్దిపేటలో హరీష్‌రావు గెలుపు

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావు 1,05,514 ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణపై 82,308 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన తన్నీరు హరీష్‌రావు గెలుపు పత్రాన్ని బిఆర్ఎస్ ఎన్నికల ఏజెంట్ మోహన్‌లాల్‌కు రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మరో మారు ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి హరీష్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

2004 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో మొదటిసారిగా యువజన సర్వీసులశాఖ మంత్రి హోదాలో తన్నీరు హరీష్‌రావు టిఆర్ఎస్ నుంచి బరిలోకి దిగిన నాటి నుంచి నేటి వరకు జరిగిన ఆరు ఎన్నికల బరిలో నిలిచి తిరుగు లేని విజయం సాధిస్తూ వస్తున్నారు. నాటి నుంచి నేటి వరకు మెజార్టీని స్వంతం చేసుకుంటూ వస్తున్నారు. 2018 ముందస్తు ఎన్నికలో ్ల హరీష్‌రావు ప్రత్యర్థుల డిపాజిట్లు తిరిగి గల్లంతు చేసి 1,18,669 మెజార్టీని సాధించి రికార్డు బద్దలు కొట్టారు. యావత్ దేశం, రాష్ట్రంలోనే ఎవరు సాధించని విజయాన్ని సాధించి 1,18,669 మెజార్టీని తన స్వంతం చేసుకున్నారు. ఆరు సారు సార్లు బరిలోకి దిగి డబుల్ హ్యాట్రిక్ సాధించారు. ఏడో సారి సాధారణ ఎన్నికల్లో బరిలోకి దిగిన హరీష్‌రావు లక్ష 50 వేల మెజార్టీయే లక్ష్యంగా పెట్టుకొగా 81 వేల 620 మెజార్టీని సాధించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అనుకున్నదాని కంటే తక్కువ మెజార్టీ సాధించారు. 2018 ముందస్తు ఎన్నికల్లో హరీష్‌రావుకు 1,31,292 ఓట్లు వేసి లక్ష 18 వేల 699 మెజార్టీ అందించారు. గత ముందస్తు ఎన్నికల్లో హరీష్‌రావు యావత్ దేశం గర్వించేలా లక్ష 18 వేల 699 మెజార్టీ సాధించి రికార్డు బద్దలు కొట్టారు. ఈ సారి జరిగిన సాధారణ ఎన్నికల్లో హరీష్‌రావు 1,04,109 ఓట్లువేసి 81,620 మెజార్టీ అందించారు.దీంతో మరోసారి ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు అయ్యాయి. కాగా గతంలో కంటే హరీష్‌రావు మెజార్టీ సుమారు 36వేలకు పైగా తగ్గింది.

దుబ్బాక గడ్డపై కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే

దుబ్బాక, డిసెంబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వ హించారు. కౌంటింగ్‌లో భాగంగా దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొత్త ప్రబాకర్ రెడ్డి గెలుపొందారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి అందించారు. దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,98,100 ఉండగా పోలైన ఓట్లు 1,73,366లు, పోలైన ఓట్ల నుండి భారసా అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి 97451 ఓట్లు, భాజపా అభ్యర్థి రఘునంధన్ రావుకి 43744 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి 24843 ఓట్లు రావడం జరిగింది.

మైనంపల్లి రోహిత్‌కు భారీ మెజారిటీ

మెదక్ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల్లో భాగం గా నవంబర్ 30న జరిగిన హోరాహోరీ ఎన్నికల పోరులో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్ రావు భారీ మెజారిటీతో గెలిచారు. తన సమీప ప్రత్యర్థి అయిన సీనియర్ ఎమ్మెల్యే, భారాస జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిపై 10,157 ఓట్ల మెజారిటీతో గెలిచారు. పోలింగ్ ప్రారంభమైన నుండి రౌండ్ రౌండ్‌కు ఆధిక్యత కనబరుస్తూ 20 రౌండ్లలో 87,126 ఓట్లు మైనంపల్లి రోహిత్‌రావుకు రాగా అందులో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1253, పద్మకు 76,969 రాగా అందులో 334 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. భాజపా అభ్యర్థి పంజా విజయ్‌కు 13,657 ఓట్లు పోలవ్వగా అందులో 305 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. తన గెలుపుపై మైనం పల్లి రోహిత్ స్పందిస్తూ ఇది పూర్తిగా మెదక్ నియోజకవర్గ ప్రజల గెలు పేనని, తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించినందుకు ఇక్కడే స్థానికం గా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఎన్నికల్లో ప్రచార సమయంలో పద్మాదేవేందర్‌రెడ్డి, తన అనుచరులు తనను ఎన్నో విధాలుగా, ఎన్నోరకాలుగా హేళన చేస్తూ చిన్నపిల్లవాడని, దిష్టిబొమ్మ లాగా ఉంటానని తదితర వ్యంగ్య మాటలతో తనను బాధపెట్టారని, అయినప్పటికీ తాను వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదని, గెలిపించిన వారు, తనకు వ్యతిరేకంగా పనిచేసిన వారు కూడా మెదక్ నియోజకవర్గ ప్రజలే అందరిని కలుపుకుపోతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో పయనించడానికి అందరూ సహకారాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. మైనంపల్లి రోహిత్ రావు విజయాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో, గ్రామాల్లో కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ విజయాన్ని మెదక్ ప్రజల విజయంగా భావిస్తూ వారికి గెలుపును అంకితమిస్తున్నట్లు మైనంపల్లి రోహిత్ తెలిపారు. బీఎస్పీ అభ్యర్థి లక్ష్మికి 1112, ఇండిపెండెంట్ అభ్యర్థులు వసం పుల్లయ్యకు 761, బొడ్డు దేవదాస్‌కు 380, భారతీయ యుజవన చైతన్య పార్టీ అభ్యర్థి వనపర్తి రోహిత్‌కు 217, ఎ. కుమార్‌కు 2489, కే. స్వామికి 283, గడ్డమీది నాగరాజు గౌడ్‌కు 221, పి.బాపురెడ్డికి 205, పద్మకు 773, తార్యకు 810 ఓట్లు వచ్చాయి. మొత్తం ఓట్లు 1,86,946 కాగా ఇందులో 83 ఓట్లు రిజెక్ట్ కాగా నోటాకు 1860 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి దృవీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

కొడంగల్,డిసెంబర్ 3ప్రభాతవార్త

రాష్ట్రంలోనే తీవ్ర ఉత్కంఠత రేకెత్తిస్తు అందరి దృష్టిని ఆకర్శించిన కొడంగల్ కోటపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.కొడంగల్ స్థానం నుంచి పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేయగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి పట్నం నరేందర్‌రెడ్డి బరిలో నిలువగా ఇరువురు సమఉజ్జీల మద్య కొనసాగిన రసవత్తర పోరులో విజయం రేవంత్‌రెడ్డిని వరించగా పట్నం నరేందర్‌రెడ్డి ఘోర పరాజయం పాలైయ్యారు.గత నెల 30న జరిగిన సార్ ్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఓట్ల లెక్కింపు చేపట్టారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమె న ప్ర క్రియ మధా ్యహ్నం 3 గంటల వరకు కొనసాగింది.ఓట్ల లెక్కింపులో అధికారులు ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపును చేపట్టారు. నియోజకవర్గం లో 1165 పోస్టల్ బ్యాలెట్‌లకు గాను కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి 951 ఓట్లు పోలవగా బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 214 ఓట్లు పోలైయ్యాయి.అనంతరం నియోజకవర్గంలో పోలైన 1,93,940 ఓట్లకు గాను అధికారులు 20 రౌండ్లుగా లెక్కింపును చేపట్టారు.అయితే ప్రతి రౌండ్‌లను కాంగ్రెస్ అభ్యర్థి పైచేయి సాధిస్తు వచ్చారు.బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిపై 32,800 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. కాగా మొదటి రౌండు నుంచి అధికా ్యన్ని ప్రదర్శిస్తు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రౌండు రౌండుకు మెజార్టీ పెరుగుతూనే ఉండడం విశేషం.ప్రతి రౌండ్‌లోను కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి మోజార్టీ సాధించారు.కాగా ఓట్ల లెక్కింపులో భాగంగా అధికారులు 14 టేబుళ్ళకుగాను 20 రౌండ్‌లుగా ఏర్పా టు చేయగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రతికూలంగా వస్తుండడంతో కొద్ది సేపు అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్ళిపోయారు. కాగా ఓట్ల లెక్కింపు అనంతరం విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ దృవీకరణ పత్రాన్ని అందించారు. కాగా కొడంగల్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి నాయకులు ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రౌండ్లవారిగా ఓట్ల లెక్కింపుఃు

కొడంగల్ నియోజకవర్గంలో కొనసాగిన ఎన్నికల్లో రౌండ్ల వారిగా పరిశీలిస్తే మొదటి రౌండు నుంచి చివరి రౌండ్‌దాకా కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి అధిక్యాన్ని ప్రదర్శిస్తు వచ్చారు.మొదటి రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5503 ఓట్లు రాగా 4138 ఓట్లు నరేందర్‌రెడ్డికి రావడంతో రేవంత్‌రెడ్డికి 1365 ఓట్లు అధికంగా వచ్చాయి.2వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 10351 ఓట్లు రాగా నరేందర్‌రెడ్డికి 7838 ఓట్లు రావడంతో 2513 ఓట్ల అధిక్యంలో రేవంత్‌రెడ్డి కొనసాగారు.3వ రౌండ్ లో రేవంత్‌కు 5113 ఓట్లు రాగా నరేందర్‌రెడ్డికి 3228 ఓట్లు రాగా రేవంత్‌రెడ్డికి 1885 ఓట్లు అధిక్యం,4వ రౌండ్‌లో రేవంత్‌కు 5129,నరేందర్‌రెడ్డికి 3840 ఓట్లు రాగా రేవంత్‌రెడ్డికి 1289 ఓట్ల అధిక్యం,5వ రౌండ్‌లో రేవంత్‌కు 3546,నరేందర్‌రెడ్డికి 3401(రేవంత్‌రెడ్డికి అధిక్యం 145)6వ రౌండ్‌లో రేవంత్‌కు 5301,టీఆర్ఎస్ నరేందర్‌రెడ్డికి 4717(కాంగ్రేస్‌కు అధిక్యం 548),7వ రౌండ్‌లో రేవంత్‌కు 6150,నరేందర్‌రెడ్డికి 4349 (కాంగ్రేస్‌కు ఆధిక్యం 1801),8వ రౌండ్‌లో రేవంత్‌కు 5264, నరేందర్‌రెడ్డికి 4128(కాంగ్రేస్‌కు ఆధిక్యం 1136),9వ రౌండ్‌లో రేవంత్‌కు 6254,నరేందర్‌రెడ్డికి 3547 (కాంగ్రేస్ ఆధిక్యం 2707),10వ రౌండ్‌లో రేవంత్‌కు 5467 ఓట్లు పోలవగా బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 3519 ఓట్లు రాగా (1948 ఓట్లు రేవంత్‌కు ఆధిక్యం),11వ రౌండ్‌లో రేవంత్‌కు 5986, నరేందర్‌రెడ్డికి 2696(కాంగ్రేస్ ఆధిక్యం 3291),12వ రౌండ్‌లో రేవంత్‌కు 5593,నరేం దర్‌రెడ్డికి 3984(1609ఓట్లు రేవంత్‌కు ఆధిక్యం), 13వ రౌండ్‌లో రేవంత్‌కు 5656,నరేందర్ కు3641 (కాంగ్రేస్ అధిక్యం 2015),14వ రౌండ్‌లో రేవంత్‌కు 5457, నరేందర్‌రెడ్డికి 3749(కాంగ్రేస్‌కు అధిక్యం 1708),15వ రౌండ్‌లో రేవంత్‌కు 4951,నరేందర్‌కు 3451(కాంగ్రేస్‌కు అధిక్యం 1500),16వ రౌండ్‌లో రేవంత్‌కు 5649,నరేందర్‌రెడ్డికి 4023(కాంగ్రేస్ అధిక్యం 1626),17వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 5528, నరేందర్‌రెడ్డికి 4064(కాంగ్రేస్‌కు ఆదిక్యం 1464),18వ రౌండ్‌లో రేవంత్‌కు 6474,నరేం దర్‌రెడ్డికి 3870(కాంగ్రేస్‌కు ఆదిక్యం 2604),19వ రౌండ్‌లో రేవంత్‌కు 5668,నరేందర్‌రెడ్డికి 4556(కాంగ్రేస్‌కు అధిక్యం 1112),20వ రౌండ్‌లో రేవంత్‌రెడ్డికి 3021,నరేందర్‌రెడ్డికి 2109(కాంగ్రేస్ అధిక్యం 912)ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రేస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి కి 951 ఓట్లు పోలవగా బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 214 ఓట్లు రావడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు విజయోత్సవ సంబరాలను పురస్కరించుకుని టపాకాయలు కాల్చిన దృశ్యం

శామీర్‌పేటలో బిఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

శామీర్‌పేట, డిసెంబరు 3, ప్రభాతవార్త

మేడ్చల్ ఎమ్మెల్యేగా సిహెచ్ మల్లారెడ్డి రెండవ సారి విజయం సాధించటంతో శామీర్‌పేటలో బిఆర్ఎస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాల వెల్లడితో మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి విజయం సాధించటంతో సంతోషంతో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. అదే విధంగ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీల్లోనూ ఆయా పార్టీల అధ్యక్షులు వి.సుదర్శన్, జి. మల్లేశ్‌గౌడ్, నోముల శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్నారు. దీనిలో ఆయా చోట్ల జరిగిన కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితాలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పార్టీ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మూడుచింతలపల్లి ఎంపిపి వి.హరికమురళీగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, కెసిఆర్ సేవాదళం అధ్యక్షులు ఎండి అష్టల్‌ఖాన్, పలువురు బిఆర్ఎస్ నాయకులు అనిల్‌రెడ్డి, వి.నర్సింహ్మారెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, ఎన్.రమేశ్, డి.శ్రీకాంత్‌గౌడ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ ఎమ్మెల్యేగా సిహెచ్ మల్లారెడ్డి

రెండోసారి 33,419ఓట్ల మెజార్టీతో గెలుపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 3, ప్రభాతవార్త

మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండోసారి చామకూర మల్లారెడ్డి 33వేల419ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 21 రౌండ్లలో ప్రతి రౌండ్‌లోనూ బిఆర్ఎస్‌కు మెజార్టీ రావటం జరిగింది. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల ఓట్ల లెక్కింపు జిల్లా పరిధిలోని కీసర మండలంలోని బోగారంలోని హోలీ మేరి ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. అదే విధంగ మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కూడ నిర్వహించారు. అయితే మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ హవానే ఎక్కువగా కొనసాగింది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలో మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాల్లో ఓట్లను సాధించారు. జిల్లా వ్యాప్తంగ మాత్రం బిఆర్ఎస్ హవానే కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగ కాంగ్రెస్ విజయం సాధించే దిశలో వెళ్లినప్పటికీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మాత్రం ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ హవా కొనసాగింది. మేడ్చల్ నుంచి 22మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఇదీ ఇలా ఉండగ మేడ్చల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి 1,86,017ఓట్లు లభించాయి. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు 1,52,598ఓట్లు లభించాయి. మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి 50,535ఓట్లు లభించాయి. మిగతా పార్టీల, స్వతంత్ర్య అభ్యర్థులకు నామమాత్రంగ ఓట్లు లభించాయి. అయితే మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి (రెండవ సారి) 33,419ఓట్ల మెజార్టీతో సమీప కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌పై విజయం సాధించారు. ఇక మొదటి రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డికి 10,814ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు 7,901ఓట్లు, బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి 1351ఓట్లు లభించాయి. రెండవ రౌండ్ వరకు బిఆర్ఎస్‌కు 9039ఓట్లు, కాంగ్రెస్‌కు 6,347ఓట్లు, బిజెపికి 2,354ఓట్లు దక్కాయి. మూడవ రౌండ్ వరకు బిఆర్ఎస్‌కు 28,298ఓట్లు, కాంగ్రెస్‌కు 20,839ఓట్లు, బిజెపికి 5,998ఓట్లు లభించాయి. నాల్గవ రౌండ్‌కు చేరే వరకు బిఆర్ఎస్‌కు 38,127ఓట్లు, కాంగ్రెస్‌కు 27,994ఓట్లు, బిజెపికి 7,519ఓట్లు దక్కాయి. 5వ రౌండ్‌కు చేరే వరకు బిఆర్ఎస్‌కు 48,114ఓట్లు, కాంగ్రెస్‌కు 35,884ఓట్లు, బిజెపికి 8887ఓట్లు లభించాయి. 6వ రౌండ్‌కు వరకు బిఆర్ఎస్ 56,495ఓట్లు, కాంగ్రెస్‌కు 43,982ఓట్లు, బిజెపికి 10,293ఓట్లు సాధించటం జరిగింది. 7వ రౌండ్‌కు చేరాక 64,753ఓట్లు, కాంగ్రెస్‌కు 52,023ఓట్లు, బిజెపికి 11,452ఓట్లు దక్కాయి. 8వ రౌండ్‌లోకి చేరాక బిఆర్ఎస్‌కు 72,018ఓట్లు, కాంగ్రెస్‌కు 59,637ఓట్లు, బిజెపికి 14,144ఓట్లు లభించాయి. 9వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 80,456ఓట్లు, కాంగ్రెస్‌కు 66,650ఓట్లు, బిజెపికి 17,517ఓట్లు లభించాయి. 10వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 89,782ఓట్లు, కాంగ్రెస్‌కు 73,995 ఓట్లు, బిజెపికి 20,379ఓట్లు దక్కాయి. 11వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 98,654ఓట్లు, కాంగ్రెస్‌కు 80, 899ఓట్లు, బిజెపికి 23,163ఓట్లు దక్కాయి. 12వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,06,353ఓట్లు, కాంగ్రెస్‌కు 87,765ఓట్లు, బిజెపికి 25,731ఓట్లు లభించాయి. 13వ రౌండ్ వరకు బిఆర్ఎస్‌కు 1,15,801ఓట్లు, కాంగ్రెస్‌కు 94,328ఓట్లు, బిజెపికి 27,946ఓట్లు లభించాయి. 14వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,25,589ఓట్లు, కాంగ్రెస్‌కు 1,02,792ఓట్లు, బిజెపికి 31,121ఓట్లు సాధించటం జరిగింది. 15వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,34,748ఓట్లు, కాంగ్రెస్‌కు 1,12,009ఓట్లు, బిజెపికి 34,870ఓట్లుకు చేరాయి. 16వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,43,544ఓట్లు, కాంగ్రెస్‌కు 1,21,201ఓట్లు, బిజెపికి 38,006ఓట్లు లభించాయి. 17వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,50,645ఓట్లు, కాంగ్రెస్‌కు 1,27,994ఓట్లు లభించాయి. 18వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,59,405ఓట్లు, కాంగ్రెస్‌కు 1,34,299ఓట్లు, బిజెపికి 44,525ఓట్లు లభించాయి. 19వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,69,381ఓట్లు, కాంగ్రెస్‌కు 1,40,527ఓట్లు, బిజెపికి 47,290ఓట్లు లభించాయి. 20వ రౌండ్‌కు చేరాక బిఆర్ఎస్‌కు 1,78,384ఓట్లు, కాంగ్రెస్‌కు 1,45,802ఓట్లు, బిజెపికి 48,955ఓట్లు లభించాయి. 21వ రౌండ్ చివరికి చేరాక బిఆర్ఎస్‌కు 1,86,017ఓట్లు, కాంగ్రెస్‌కు 1,52,598ఓట్లు, బిజెపికి 50,535ఓట్లు లభించాయి. మేడ్చల్ ఎమ్మెల్యేగా 33,419ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌పై గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ రెండవ స్థానంలో ఉండగ, బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆలస్యంగ టికెట్ సాధించినప్పటికీ ప్రతి రౌండ్‌లోనూ ఓట్లు సాధించి మొత్తం 50వేల535ఓట్లను సాధించటం కూడ చర్చనీయాంశంగ మారింది. ఇదీ ఇలా ఉండగ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి 480ఓట్లు లభించగ, కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌కు 2,081ఓట్లు లభించాయి. బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డికి 828ఓట్లు పోస్టల్ ఓట్లు లభించాయి. పోస్టల్‌లో ఓటింగ్‌లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌కు అధికంగ ఓట్లు లభించటం జరిగింది. మేడ్చల్‌లో రెండవ సారి మల్లారెడ్డి గెలుపొందటం పట్ల బిఆర్ఎస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌దే హవా..

.ఐదు స్థానాల్లోనూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల విజయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 3, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ బిఆర్ఎస్ విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఫలితాల వెల్లడి జరిగింది. జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కె.పి వివేకానంద్ (1,87,999ఓట్లు) సాధించి సమీప బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై 85,576ఓట్ల భారీ మెజార్టీతో ఆయన విజయం సాధించి రికార్డు సృష్టించారు. మేడ్చల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ మల్లారెడ్డి (1,86,017)ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌పై 33,419ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాదవరం కృష్ణారావు (1,35,635) ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్‌పై 70,387ఓట్ల భారీ మెజార్టీ

ప్రజలు చైతన్యవంతులు.. ప్రలోభాలను తిప్పికొట్టారు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం

బంట్వారం,డిసెంబర్ 01 (ప్రభాతవార్త) : బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు డబ్బులు, మద్యం ఎరావేసి ఎలాగైన ఎన్నికల్లో గెలవాలని ఎన్నో కుతంత్రాలు పన్నిన ఫలించలేదని, మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు పోచారం వెంకటేశం, సీనియర్ నాయకులు చింతకింది మొగులయ్యలు వాపోయారు. ఆదివారం వెలువడిన ఎన్నికల పలితా ల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ భారి మేజారిటీతో గెలుపొందడంతో వారు పైవిదంగా స్పదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత పదేళ్ళు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తు, నిరంకుశంగా పరిపాలనను కొనసాగించారని మండిపడ్డారు. వారి మోసాలతో విసిగెత్తిన ప్రజలు ఎలాగైన బుద్ది చెప్పాలని, వారిని గద్దె దించితే గాని తమ బ్రతుకులు బాగుపడవని భావించారు. అయిన బీఆర్ఎస్ మాత్రం మరోమారు అధికారం దక్కించుకోవాలని ఎన్ని కల్లో అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. ఎన్నికల్లో డబ్బులు, మ ద్యం, పంచడంలాంటివి చేసిన ప్రజలు వాటిని తిప్పి కొట్టారన్నారు. ఇవే కాక తమ నాయకులను, కార్యర్తలను డబ్బులతో కొనేందుకు ప్రయత్నించారన్నారు. ఒక ఎంపీగా ఉన్నటువంటి వారు ఇలాంటివా టిని చేయడం తన స్థాయికి కాదని ఘాటుగా విమర్శించారు. ఏది ఏమైన రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించి, ఇందిరమ్మ రాజ్యం తేవాలని ప్రజలు దృడనిర్ణయానికి వచ్చారని, అందులో భా గంగానే నేటి ఈ ఫలితాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం కాం గ్రేస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్‌ను గెలిపించారని పేర్కొన్నారు. ఇక నుండి ప్రజలకు అందుబాటులో ఉంటు సేవచేయడమే తమ ముం దున్న లక్ష్యమని వ్యాఖ్యానించారు.

కారుకు జై కొట్టిన చేవెళ్ల ప్రజలు

కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబురాలు చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మొయినాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: అత్యంత ఉత్కంఠ మధ్య చేవెళ్ల గడ్డపై మరోసారి కాలె యాదయ్య విజయం సాధించి హ్యాట్రిక్ సాధించారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు కారుకే జై కొట్టారు. దీంతో ఆయన మూడోసారి కారు గుర్తుపై గెలిచారు. యాదయ్య తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్‌పై కేవలం 262 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి బయటపడ్డారు. ఎన్నికల ఫలితాల లెక్కింపు సమయంలో ప్రతి రౌండ్‌లోనూ చేవెళ్ల నియోజకవర్గం లెక్కింపు అత్యంత ఉత్కంఠను కలిగించింది. ఒక రౌండ్‌లో మెజార్టీ తగ్గి మరో రౌండ్‌లో పెరగడంతో బిఆర్ఎస్‌లో టెన్షన్ కొనసాగింది. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సాహాలతో మునిగి తేలుతున్నారు. నియోజకవర్గంలో చేపట్టి న అభివృద్ధి సంక్షేమ పథకాలే యాదయ్యను మూడోసారి గెలిపించా యని అన్నారు. దీంతో బాణా సంచా కాల్చి తమ సంతోషాన్ని, ఆనందాన్ని కార్యకర్తలు, నాయకులు వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి భగవద్గీత పోటీల్లో కాత్యాయిని, జాహ్నవి ప్రతిభ

భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రాథమిక స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన చిన్నారి కాత్యాయిని

వికారాబాద్,డిసెంబర్ 03, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో ఆదివారం విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీ లలో బంట్వారం మండల కేంద్రానికి చెందిన చిన్నారి పసుపుల కాత్యాయని ప్రాథమిక స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, పూర్వ ప్రాథమిక స్థాయిలో చిన్నారి జాహ్నవి ప్రథమ బహుమతి సాదించారు. కళాశాల స్థాయిలో తాండూరు చైతన్య జూనియర్ కళా శాల విద్యార్థి మహేందర్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సంద ర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మా ట్లాడుతూ, జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వారు, ఉత్తీర్ణత పొందిన వారు ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్న వయస్సు నుంచే భవద్గీత శ్లోకాల ను కంఠస్తం చేయించడంతో పాటు జీవన విధానంలో అనుసరించేలా చేసి వారిని సన్మార్గంలో పయనించేలా చూడాలని సూచించారు. భక్తి భావం కలిగి ఉంటే ఉన్నత లక్ష్యాలను సైతం చేరుకుంటారని అన్నా రు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలతారెడ్డి, గౌర వ అధ్యక్షులు బందెయ్య, జిల్లా నాయకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో అంబరాన్నంటిన బీఆర్ఎస్ సంబురాలు

సంబురాలు చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మహేశ్వరం, డిసెంబర్ 03(ప్రభాతవార్త) : మహేశ్వరం నియోజక వర్గంలో ముచ్చటగా మూడోసారి స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి పి. సబితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో తమ సమీప అభ్యర్థి అందెల శ్రీరాములుపై 26660 మెజార్టీతో గెలుపొందారు. సబితాఇంద్రారెడ్డి అందరు ఊహించినట్లుగానే మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో భారీ మెజార్టీతో గెలుపొందడంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిదులు మధ్యాహ్నం నుంచే మండలాలు, పట్టణ కేంద్రాలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి ఆనం దోత్సవాలు నిర్వహించుకున్నారు. సబితాఇంద్రారెడ్డి కూడా మూ డోసారి గెలవడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులకు, ఆయా గ్రామాల వర్గాల ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. మూడోసారి మహేశ్వ రం నియోజకవర్గం నుండి గెలవడంతో మహేశ్వరం తుక్కుగూడ, కందుకూరు తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబ రాలు జరుపుకున్నారు.

అందోలు సెంటిమెంటు రిపీట్

జోగిపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త: అందోలు నియోజవకవర్గం ఆవిర్భావం నుంచి ప్రధానంగా ఇక్కడ గెలుపొందిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి రావటం కొనసాగుతూ వస్తుంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డాకకూడా ఈ సెంటిమెంటు కొనసాగుతూ వస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటి దామోదర్ తండ్రి రాజనర్సింహ హయాం నుంచి ఇక్కడ గెలుపొందిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలో చేపట్టడం జరుగుతుంది. రాజనర్సింహ గెలిచినపుడు కాంగ్రెస్, మల్యాల రాజయ్య, బాబూమోహన్ గెలుపొందినపుడు తెలుగుదేశం, దామోదర్ రాజనర్సింహ గెలిచినపుడు కాంగ్రెస్ అధికారం చేపట్టింది.

గెలుపు సంబురాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు

మంబాపూర్ విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల గెలుపు సంబరాలు

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 3,(ప్రభాతవార్త): షాద్‌నగ ర్‌కు జరిగిన శాసన సభ ఎన్నికలల్లో కాంగెస్ పార్టీ అభ్య ర్థి వీర్లపల్లి శంకర్ భారీ మెజార్టీ సాధించారు.ఈ సంద ర్భంగా జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వ హించి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో కార్యకర్త లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టడం అభినందనీయం

పెద్దేముల్ ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, డిసెంబరు 3, ప్రభాతవార్త: బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించి, ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట టడం అభినందనీయమని పెద్దేముల్ ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. తాండూరు కాంగ్రెస్ ఎమ్మె ల్యేగా డీసీసీబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి గెలుపొందడంతో ఆదివారం మండలంలోని మంబాపూర్‌లో నిర్వహించిన విజయోత్స వ ర్యాలీలో ఎస్.నారాయన్‌రెడ్డి, రాధకృష్ణరెడ్డి, మాజీ యంపిటిసి డి,రాజు, హర్షవర్ధన్‌రెడ్డి, మైపూస్, తెరువటి నర్సిములు,జీ,రాములు తదితరులు పాల్గొని మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డికి 1033 ఓట్ల ఆధిక్యత లభించ డంతో పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవా దాలు తెలిపారు. కాంగ్రెస్ విజయంలో పాల్గొన్న ప్రతిఒ క్కరికి ధన్యావాదాలు తెలిపారు. కాంగ్రెస్ మైనార్టీ నాయ కులు, సమాజ సేవకులు జియాఉద్దిన్ స్వీట్లు పంచిపెట్టా రు.ద్యావరి శివారెడ్డి, టి.రాములు, రాజవర్ధన్‌రెడ్డి,ఎస్, చంద్రప్ప,మంతటి బుగ్గయ్య, గిడ్డ యేసు, అవేజ్,తాడి అంజి, శరత్‌తేజారెడ్డి,హెచ్ దస్థప్ప,హెచ్ యాదప్ప, మౌ లానా, చాపల వెంకటయ్య,మంగలిపాండు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

మాడ్గుల కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ఆమనగల్లు డిసెంబర్03, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. పట్టణ అధ్యక్షుడు వస్పుల మాన య్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కసిరెడ్డి నారాయణ రెడ్డి సతీమణి మాధవితో కలిసి కేక్ కట్ చేశారు. రాజీవ్ చౌరస్తాలో పార్టీ జెండాలను ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీకి, కసిరెడ్డి నారాయణరెడ్డికి, సీనియర్ నేతలకు అనుకూ లంగా నినాదాలు చేసి సందడి చేశారు. పార్టీ గెలుపు సూ చికంగా మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గుర్రం కేశవులు, వస్పుల శ్రీశైలం, మహేశ్, పులికంటి మైసయ్య, అవ్వారి శివలింగం, జంతుక యాదయ్య, పూసలి సత్యం, వస్పుల శ్రీకాంత్, ఖలీల్, హలీమ్, కాలె మల్లయ్య, ఖాదర్, కలీం, రహీం, షాబోద్దిన్, ఎంగిలి ప్రసాద్, గౌస్, జంతుక అల్లాజీ, వాటర్ బాబా, గాజుల సురేష్, కుమార్‌గౌడ్, మల్లేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మల్లారెడ్డి గెలుపుతో ఘట్‌కేసర్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 3, ప్రభాత వార్త: మేడ్చల్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మ ల్లారెడ్డి దాదాపు 32 వేలకు పైగా మేజారీటీతో గెలుపొం దడంతో ఆపార్టీ నాయకులు ఆదివారం సంబరాలు జరు పుకున్నారు. ఓ వైపు స్థానిక ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కా నుండటంతో ఇక్కడి నాయకుల్లో సంతోషంతో పాటు నిరా శ నెలకొంది. స్థానికంగా కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అ భ్యర్థి గెలుపొందడంతో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ వేడుకలు

నందిగామలో జిల్లెల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

అంబేడ్కర్ విగ్రహం ఎదుట సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల, అవుశాపూర్, అంకుశాపూర్, కాచవాని సింగారం, ప్రతాప సింగారంతో పాటు పోచారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ శ్రే ణులు సంబరాలు జరుపుకున్నారు. కొర్రెములలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసం చాలు కాల్చడంతో పాటు స్వీట్లు పంపిణీ చేసి సంబంరాలు జరుపుకున్నారు.

మాడ్గులలో..

మాడ్గుల,డిసెంబర్03,ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మాడ్గుల మండలంలో కాం గ్రెస్ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నా రు. పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు.మండలంలోని మాడ్గుల,బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి, అందుగుల,సుద్దపల్లి,అవురుపల్లి,నాగిళ్ల గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు.

హ్యాట్రిక్‌ను బోల్తా కొటించి... విక్టరి సాధించిన వీర్లపల్లి శంకర్

నందిగామ డిసెంబరు3,ప్రభాతవార్త : ఆనాడే చెప్పింది ప్రభాతవార్త ,ఆయనే ఓ ఆయుధమని,ఎల్లవెళలా నియోజ కవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి ఆపాద, సాపదలో ,కష్టాల్లో కన్నీళ్లు తుడిచి మీకు నేనున్నానని భరోసా ఇచ్చిన షాద్‌నగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలిపించుకుంటనే సామా జిక న్యాయం,సమాజవీకాసం జరుగుతుందని పదే పదే ప్రజలను అప్రమత్తం చేసిన ప్రభాతవార్త ఈరోజు వీర్లప ల్లిని గెలిపించుకొని తన పంతాన్ని నెరవెర్చుకుంది. జన హృదయ విజేత వీర్లపల్లి శంకర్ ప్రజల గుండెల్లో చిర కాలం పదిలంగా స్థానం సంపాదించుకొని జన హృదయ విజేతగా షాద్‌నగర్ ఎమ్మెల్యే లెజెండర్‌గా వీర్లపల్లి శంకర్ ముద్ర వేసుకున్నారు. మృధుస్వభావి,విద్యావంతుడు వీర్ల

సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మల్లారెడ్డి గెలుపొందడంతో కొర్రెములలో బాణాసంచాలు కాల్చి సంబంరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

పల్లి శంకర్ విజయం వెనక ఉండి ముందుండి నడిపించిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ,ఎం శివశంకర్ ,కేశంపేట జడ్పిటిసి తండ్రా విశాల శ్రవణ్ రెడ్డి,ఫరుఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, కేశంపేట పల్లే బ్రదర్స్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన నియో జకవర్గం మేధా వుల గెలుపుగా పరిగణిస్తున్నారు.ఎది ఎమైన మూడవసారి హ్యాట్రిక్ సాధించి మంత్రి అవుతా నన్న ఆశలను ఆడియా శాలను బోల్తా కొట్టించిన వీర్లపల్లి శంకర్ గెలుపును స్వాగతిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

కొత్తూర్‌లో వీర్లపల్లి శంకర్‌కు ఘనస్వాగతం

కొత్తూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపుపై కొత్తూర్ పురపాలికలో చౌరస్తాతో పాటు గల్లీ గల్లీలో నాయకులు టపాసులు కాల్చి విజయ సంబరాలు చేసుకున్నారు. కాం గ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన కొత్తూర్ మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన జె.గోపాల్, జె.గోవర్ధన్‌గౌడ్, జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, ఇందూరి శ్రీనివాస్, కర్రోళ్ల సురేందర్, నవీన్‌చారి షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ప్రతి ఒక్కరి శ్రమతో కూడిన కృషి అని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు.

షాబాద్‌లో..

షాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మూడవ సారి గెలవడంతో ఆదివారం షాబాద్ మండల కేంద్రంతో పాటు నాగర్‌గూడ, రుద్రారం గ్రామాల్లో బాణసంచా కాల్చి సం బురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సం క్షేమ పథకాలే యాదయ్య గెలుపుకు పునాధులు వేశాయని పలువురు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమం లో బీఆర్ ఎస్ నాయకులు బండ సతీష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, అజయ్, లక్ష్మణ , ప్రవీణ్, సురేష్ తదితరులు ఉన్నారు.

సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి దృవీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

-32,800 ఓట్ల మెజార్టీతో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విజయం

కొడంగల్,డిసెంబర్ 3ప్రభాతవార్త రాష్ట్రంలోనే తీవ్ర ఉత్కంఠత రేకెత్తిస్తు అందరి దృష్టిని ఆకర్శించిన కొడంగల్ కోటపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.కొడంగల్ స్థానం నుంచి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేయగా అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి పట్నం నరేందర్‌రెడ్డి బరిలో నిలువగా ఇరువురు సమఉజ్జీల మద్య కొనసాగిన రసవత్తర పోరులో విజయం రేవంత్‌రెడ్డిని వరించగా పట్నం నరేందర్‌రెడ్డి ఘోర పరాజయం పాలైయ్యారు.గత నెల 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఓట్ల లెక్కింపు చేపట్టారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ప్ర క్రియ మధా ్యహ్నం 3 గంటల వరకు కొనసాగింది.ఓట్ల లెక్కింపులో అధికారులు ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపును చేపట్టారు.నియోజకవర్గంలో 1165 పోస్టల్ బ్యా లెట్‌లకు గాను కాంగ్రేస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి 951 ఓట్లు పోలవగా బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 214 ఓట్లు పోలైయ్యాయి.అనంతరం నియోజకవర్గంలో పోలైన 1,93,940 ఓట్లకు గాను అధికారులు 20 రౌండ్లుగా లెక్కింపును చేపట్టారు.అయితే ప్రతి రౌండ్‌లను కాంగ్రేస్ అభ్యర్థి పైచేయి సాధిస్తు వచ్చారు.బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిపై 32,800 ఓట్ల మెజార్టీతో కాంగ్రేస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి విజయం సాధించారు.కాగా మొదటి రౌండు నుంచి అధికా ్యన్ని ప్రదర్శిస్తు వస్తున్న కాంగ్రేస్ అభ్యర్థి రౌండు రౌండుకు మెజార్టీ పెరుగుతూనే ఉండడం విశేషం.ప్రతి రౌండ్‌లోను కాంగ్రేస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి మోజార్టీ సాధించారు.కాగా ఓట్ల లెక్కింపులో భాగంగా అధికారులు 14 టేబుళ్ళకుగాను 20 రౌండ్‌లుగా ఏర్పాటు చేయగా కాంగ్రేస్ పార్టీకి చెందిన రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రతికూలంగా వస్తుండడంతో కొద్ది సేపు అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్ళిపోయారు.కాగా ఓట్ల లెక్కింపు అనంతరం విజయం సాధించిన కాంగ్రేస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ దృవీకకరణ పత్రాన్ని అందించారు.కాగా కొడంగల్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి నాయకులు ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబురాలు

కొడంగల్,డిసెంబర్ 3ప్రభాతవార్త అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి కాంగ్రేస్ పార్టీ తరపున పోటీ చేసి భారీ మోజార్టీతో పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి గెలుపొందడంతో కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు ఫుల్ జోష్‌గా సంబరాల్లో మునిగి తేలారు.ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడగానే కొడంగల్‌లో పార్టీ కార్యకర్తలు,నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాంగ్రేస్ పార్టీకి పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలతో హోరెత్తించారు.అలాగే కార్యకర్తలు,నాయకులు డీజేలతో ర్యాలీగా పట్టణంలో నృత్యాలు చేస్తు ర్యాలీలు నిర్వహించారు.కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చుతూ సీ ్వట్లు తినిపించుకున్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి

ఇ.పట్నం గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా... 36,700 ఎట్ల మెజార్టీతో విజయం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీం పట్నం అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌లోనూ ఆధిక్యంలో దూసుకపోయింది. ఈవివిఎంలల్లో అన్ని రౌండ్లల్లోను కాంగ్రెస్ హవా సాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి 36,700 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై ఘన విజయం సాధించారు. హ్యా ట్రిగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంచి రెడ్డి కిషన్‌రెడ్డి ఘోర పరాజయం చెందారు. మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపుతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంత టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి..?

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఘన విజయం సాధించారు.జిల్లాలో సీనియర్ నాయ కునిగా పేరున్న మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే చర్చలు కొనసాగు తున్నాయి. 1994, 2004లో ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉంది. కాగా మల్‌రెడ్డి రంగారెడ్డికి ఎఐసిసి వర్గాలు ఫోన్‌లో టచ్‌లో ఉంటూ సమాచారం అందిం చినట్లు తెలుస్తుంది. గతంలో కూడ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కొండ్రు పుష్పలీల, ఎంఎస్ లక్ష్మినర్సయ్యలు మంత్రివర్గాల్లో పని చేసారు.

కౌంటింగ్ మధ్యలోనే వెనుదిరిగిన బిఆర్ఎస్ ఎజెంట్లు..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చివరి ఘట్టమైన ఓట్ల లెక్కింపు ముగిసింది. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) తన ఏజెంట్లతో కలిసి మధ్యలోనే వెనుదిరిగారు. కౌంటింగ్ ప్రారంభమయినప్పటి నుండి ప్రతి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికే లీడ్ రావడంతో అప్పటికే విజయం ఖరారు అయ్యింది.దీంతో చేసేది ఏమిలేక ఓటమి తప్పదనే భయంతో వెనుదిరిగారు.

వీర్లపల్లి విజయం కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..

కొందుర్గులో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

కొందుర్గు, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వీర్లపల్లి శంకర్ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని చౌరస్తాలో టపాసులు కాల్చి జై రేవంత్‌రెడ్డి జై కాంగ్రెస్ జై శంకర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం ఆనందోత్సవాల మధ్య డిజేలతో అన్ని విధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు యువకులు ఉత్సహంతో డ్యాన్సులు చేశారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి యాదయ్య, కె.రాములుగౌడ్, భీమారం మాణయ్య, రాయికంటి రామస్వామి, జిల్లేళ్ల బాబ్లు, మల్లేష్‌గౌడ్, ఈగ వెంకట్‌రెడ